ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 18 ఫిబ్రవరి , 2025 | పేజీలు :08

## ప్రశ్నించే గొంతుకకు ఓటు వేయండి..ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/భైంసా:**పట్టభద్రుల,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకలకు ఓటు వేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు.బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా సూచించారు.నిరుద్యోగ,ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారన్నారు.చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకలు ఉంటే ప్రభుత్వం మెడలు వంచవచ్చాన్నారు.

# చతికిల పడుతున్న చిన్న గ్రామ పంచాయతీలు

*ఎక్కడ చెత్త అక్కడే...
*ఆందోళన చెందుతున్న గ్రామస్తులు
*పత్తాలేని 15వ ఆర్థిక సంఘం నిధులు
*స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధుల అడ్రస్ లేదు

**ప్రజాపక్షం / నందిపేట్ :**గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్ననానుడి ప్రభుత్వాల పాలనలో కనుమరుగు అవుతుంది. ప్రతి గ్రామ పంచాయతీలో కనీస వసతులు కరువయ్యాయి. చిన్న చిన్నగ్రామ పంచాయతీలు నిదుల జాడలేక చితికిపోతున్నాయి. ఈ దుస్తితి ఎక్కడో కాదు. మనం నివసిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తుంది. గ్రామ పంచాయతీలు ఆర్తికంగా ఉండాలంటే ఆదాయ వనరులు ఎంతో అవసరం. మేజర్ గ్రామ పంచాయతీలలో కొత్త ఇళ్లకు అనుమతులు, సంత నిర్వహణ, సీనరేజ్, పరిశ్రమల రూపేణ, ఇళ్ళ పన్నులు, ఆదాయ పన్ను, నీటి పన్నుల పేరుతో లక్షల ఆదాయం వస్తుంది. వీటితో అంతగా సమస్యలు ఉండవు. కానీ చిన్న గ్రామపంచాయతీల్లో ఇంటి పన్ను తప్ప ఆదాయ మార్గాలు కనిపించవు. దీంతో ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద ఆధారపడి గ్రామ పంచాయతీలు నడుస్తున్నాయి. చిన్న గ్రామ పంచాయతీల ఇంటి పన్నులు నామమాత్రమే. ఇందులో కొందరు పన్నులు కట్టకుంటే అంతే సంగతులు. పన్నుల రూపేణ వచ్చే డబ్బులు కాకుండా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిదులు గ్రామ జనాభా ఆధారంగా విడుదల చేస్తుంది. ఈ నిధులు నేరుగా పంచాయతీ



ఖాతాలో జమ అవుతాయి. సంవత్సరం నుంచి ఈ నిధులు రావడం లేదు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవికాలం గత ఫిబ్రవరిలో పూర్తికావడం, ప్రత్యేక అధికారులను నియమించి ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుంది. ఎన్నికలు జరిగి సర్పంచ్, వార్డు మెంబర్లు ఉంటే కేంద్రం ఆర్తిక సంఘం నిధులు విడుదల చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ నిధులు రెండేళ్ళుగా విడుదల చేయడం లేదు. దీంతో చిన్న గ్రామ పంచాయతీలు చతికిల పడ్డాయి. గ్రామాలలో చెత్త, మురికి నీరు రోడ్డుపై నుండి పారడం, వీధి దీపాలు లేక చీకటిలో ఉంటున్నాయి. డబ్బులు లేక గ్రామంలో మురికి కాలువలు, వీధి దీపాలు బిగింపు, వాటన్ మెన్, కరెంటు పనివారికి, పారిశుద్యకార్మికుల జీతాలు, కారోబార్ జీతాలు, చెత్త తరలింపునకు వాడే ట్రాక్టర్ డీజిల్ ఖర్చు, కరెంటు బిల్లులు చెల్లించాలి. వీటికి గ్రామ పంచాయతీలలో నిధుల కొరత ఉంటుంది. అందుకే గ్రామాలలో మురికి కాలువలు రోడ్డుపై నుండి పారడం. ఈగలు, దోమల బెడద ఉంటుంది. వీధిదీపాలు సరిగావెలగవు. కొత్త బల్బులు కొనాలంటే ఒక్కొక్క దానికి రూ. 600 నుంచి 700 వరకు కావాలి. అందుకే అధోగతిలో గ్రామ పంచాయతీలు ఉంటాయి. ఆందోళనలో గ్రామ ప్రజలు బతకవలసి వస్తుంది. కానీ గత కొన్ని నెలల నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. అందుకే గ్రామాలు అధోగతి పాలవుతున్నాయి. ప్రత్యేక అధికారులను రాష్ట్రం నియమించినా ఫలితం లేదు. చాలా పంచాయతీలు అప్పుల పాలయ్యాయి. చిన్న చిన్న పనులు గ్రామ కార్యదర్శులు జేబులోనుంచి డబ్బులు పెట్టి చేస్తున్నారు. కొందరు ఖర్చు చేసిన డబ్బులు రావని ముందుకు రావడం లేదు. ఇలాంటి దుస్తితిలో గ్రామ పంచాయతీలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిదులు విడుదల చేస్తే కొంతవరకు గ్రామ పంచాయతీలు నిలదొక్కుకుంటాయి. అంతా రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉంది. వేచి చూడాలి...

# కాంగ్రెస్ పాలనలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

* పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవాలి
* ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎదురుచూసిన యువతను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, యువత పట్ల ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తూ వారికి అన్ని విధాల అండగా ఉంటూ అవకాశాలు కల్పిస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం గోదావరిఖనిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గంలోని పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ప్రధానంగా పేదలకు మేలు చేయాలనే ఆలోచనతో పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఈనెల 27న జరగనున్న కరీంనగర్‌మెదక్‌ఆదిలాబాద్‌నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వూట్కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్‌లతోపాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలి

* ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజావాణి ఆర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు రెవెన్యూ శాఖకు 52, సిరిసిల్ల మునిసిపల్ కమిషనర్‌కు 14, జిల్లా సంక్షేమ అధికారి ఉపాధి కల్పన అధికారికి 6చొప్పున , ఎంపిడివో కోనరావుపేటకు 4, జిల్లా వైద్యాధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, డీఆర్‌డివో, విద్యా శాఖకు మూడు చొప్పున, వ్యవసాయ శాఖ, సెస్, ఎస్పీ కార్యాలయం, ఎంపిడిఓ తంగళ్లపల్లికి రెండు చొప్పున అటవీశాఖ, ఎస్డీసి, ఆర్డీవో, మైన్స్ ఏడి, ఆర్‌సివో, ఎక్సైజ్ శాఖ ఎస్సీ కార్పోరేషన్, మత్స్యశాఖ, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఎంపిడివో వీర్నపల్లి, చందుర్తి, వేములవాడ, గంభీరావుపేట, బోయినిపల్లికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్రజావాణిలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, డిఆర్‌డివో శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ యజమానికి వింత సమస్య



**ప్రజాపక్షం/ఆర్మూర్** :మండలంలోని ఓ గ్రామంలో ఉన్న వైన్స్‌షాప్‌లో కొందరు మద్యంప్రియులు గత ఆరునెలల నుండి ఉద్దెర పెట్టుకుంటు మద్యం సేవిస్తున్నారని షాప్ యజమాని వాపోయారు. ఈ టాక్స్ పేయర్లు ఆరు నెలలు దాటిన వైన్స్ యజమానికి డబ్బులు చెల్లించకపోవడంతో ఆ షాప్ యజమాని ఆగ్రహానికి గురై మా వైన్స్ షాపులో కొందరు ఉద్దెర పెట్టి మందు త్రాగిన వారు మొత్తం ఒక లక్ష పై చిలుకు రూపాయలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. లేనియెడల అందరి పేర్లతో సహా తాగిన బ్రాండ్ల పేర్లు కూడా వాట్సాప్ గ్రూపులో పెడతానని హెచ్చరిస్తు వాట్సాప్ గ్రూప్ లో ఓ మెసేజ్ చక్కర్లు కొడుతుంది. మరి దీనికి మద్యం ప్రియులు స్పందించి వారికి సకాలంలో డబ్బులు చెల్లిస్తారా లేదా అని వేచి చూడాల్సిందే. ఉద్దెర ఇస్తే ఒక బాధ, ఉద్దెర ఇవ్వకపోతే మరొక బాధ అని షాపు యజమాని వాపోతున్నాడు.

## గ్రామ కార్యదర్శుల పాత్ర కీలకం..

**ప్రజాపక్షం/మామడ:**ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజలకు సేవలందించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావ్ గ్రామకార్యదర్శులకు పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలల్లో ఎలాంటి సమస్యలు తేలేత్తకుండా చూసుకువాలని,సానిటషన్,తాగునీటి,పరిశుభ్రత అభివృద్ధిలో గ్రామకార్యదర్శుల పాత్ర కీలకమన్నారు.c కానీ ప్రభుత్వం ద్వారా గ్రామాలకు ఎలాంటి నిధులు అందడం లేదు,దీని ద్వారా గ్రామాల సమస్యలు కుంటు పడుతున్నాయి .కార్యదర్శులు తమ స్వంత జీతాలను సైతం గ్రామాల కోసం ఖర్చు చేస్తున్నారు.ఎ కార్యదర్శిని ప్రశ్నించిన డబ్బులు కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు వచ్చేది వేసవి కాలం నీటి ఎద్దది ఎదుకుకోవడానికి తగిన జి.పి.నిధులను విడుదల చేయాలనీ లేకుంటే సకాలంలోనే స్థానిక ఎన్నికలు నిర్వహిఒచలని ప్రజలు సైతం కోరుతున్నారు.మండలంలో పలు గ్రామాలలో చేతి పంపులు మరమ్మత్తులు నోచుకోలేని దుస్థితి ఏర్పడినందని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.

## అందరినీ కలిచివేస్తున్న చిన్నారిమాటలు..

**ప్రజాపక్షం/సారంగాపూర్** :మరణించే ముందు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చినారి మాటలు అందరినీ కలిచివేస్తున్నాయి .స్థానికుల కథనం ప్రకారం సారంగాపూర్ మండలం జాం గ్రామానికి చెందిన నిపేక్ష(8) ఏడాదిగా అక్యుట్ లివర్ ఫెయిల్యూర్తో బాధపడుతోంది.కుటుంబీకులు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.పరిస్థితి విషమించి సోమవారం ఉదయం చిన్నారి మృతి చెందింది,చనిపోయే ముందు చిన్నారి మాటలు అందరినీ కలిచింవేస్తున్నాయి.

## సమష్టిగా పనిచేసి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం

### కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు



**ప్రజాపక్షం / బాన్సువాడ** :ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సమష్టిగా క్షేత్రస్థాయిలో పనిచేసి విజయం సాధించే దిశగా కృషి చేద్దామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భూమరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశానికి మంత్రి జూపల్లికృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, కైలాస్ శ్రీనివాస్ రావు, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపి, పిఎంపిల ఆత్మగౌరవ మహాసభ

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :**తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌ఎంపి, పిఎంపిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో నిర్వహించే ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన సీనియర్ గ్రామీణ వైద్యులు సింగని వీరస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలోని గ్రామీణ వైద్యులపై టీజీఎంసి, ఎన్ఎంసి, ఐఎంసి డాక్టర్ల ఆధ్వర్యంలో దాడలు, అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. తరతరాల నుంచి గ్రామీణ వైద్యులుగా వైద్యం అందిస్తూ జీవనోపాధిగా తక్కువ డబ్బులతో పేద ప్రజలకు సేవ చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల కష్టాన్ని, మనోవేదనని గుర్తించిన ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 428,429 జీవోల ద్వారా (పారామెడికల్ ) ఆర్‌ఎంపి, పిఎంపిలకి శిక్షణ అవసరమని గుర్తించారని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశలో ఆర్‌ఎంపి,పిఎంపిలు అవసరమని డాక్టర్‌గా ఆయన గుర్తించారని గుర్తు చేశారు. 01.10.2009 నుండి 01.04.2012 వరకు ప్రభుత్వ డాక్టర్ల ఆధ్వర్యంలో డాక్టర్లచే 104,108లో సేవలను ఉపయోగించుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్‌ఎంపి, పిఎంపిలకు సర్టిఫికెట్లు ఇచ్చి ప్రాథమిక కేంద్రాలు నడుపుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. ఏ రాజకీయ పార్టీలకు సంబందం లేకుండా రాజకీయాలకు అతీతంగా ఆర్‌ఎంపి, పిఎంపిల ఆత్మగౌరవ మహాసభ జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పునర్ ఆలోచనతో ఆర్‌ఎంపి,ఎంపిపిలకు న్యాయం చేయవలసిందిగా ఆర్‌ఎంపి,పిఎంపిల కుటుంబాన్ని ఆదుకోవాలసిన బాధ్యత పై ప్రభుత్వం ఆలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ఆరు గ్యారంటీల అమలుకై 'చలో హైదరాబాద్'

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు,



**ప్రజాపక్షం/బైంసా:**రాష్ట్ర ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,ఇతర అన్ని హామీలను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్మల్ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జే.రాజు పిలుపునిచ్చారు.సోమవారం బైంసా మండలం హంపోలి గ్రామంలో ఫిబ్రవరి 20 నాటి,చలో హైదరాబాద్ కార్త్యమ గోడ ప్రతులను విడుదల చేసి ఆయన మాట్లాడుతూ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమయింది అన్నారు.రెండు లక్షల రైతుల రుణ మాఫీ కొందరికి అయిందని,రైతు భరోసా 15000 ఇస్తా అని చెప్పి 12000 మాత్రమే అది కొంతమందికే ఇచ్చారన్నారు.మహాలక్ష్మి పథకంలో 2500 గురించి,పెన్షన్ల గురించి మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు.ప్రతి కుటుంబంలోని అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రేషన్ కార్డులు అప్లై చేసుకోమని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.నిరుద్యోగులకు భ్రుతిని విడుదల చేయాలని,బూటకపు ఎన్కౌంటర్లు నిలిపివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బైంసా డివిజన్ నాయకులు దీనాజీ,విట్టల్,సాయినాథ్,బాబు,సురేష్,ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం / మాక్లూర్ :**మాక్లూర్ మండలం మామిడిపల్లి గ్రామ శివారులో ఉన్న అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాలుగురోజుల పాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి నియమ నిష్టలతో మేళ తాళాల నడుమ శ్రీవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి వ్యవస్థాపకురాలు అమృతలత రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ యేడు స్వామివారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసి, నియమ నిష్టలతో బ్రహ్మోత్సవాలు నిర్వహించినట్టు వివరించారు. బ్రహ్మోత్సవాల చివరిరోజు సోమవారం స్వామివారికి నిత్య విధి, యాగశాలలో సుదర్శన నరసింహ మహాహోమము, మహా పూర్ణాహుతి, శ్రీవారికి అవబ్రదము చక్రతీర్థము,చక్ర స్నానము, కుంభ ప్రోక్షణము, సాయంకాల సమయంలో దేవత ధ్యాసనం శ్రీ పుష్పయాగము, వదశరాధన, సప్తవర్ణము, ద్వజ వరోహణము, ఉత్సవ సమాప్తి, యజమానులకు మహదాశీర్వచనము, ఆచార్య ఋత్విక్ సన్మానం మంత్రి కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా నాలుగురోజులపాటు ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని వారన్నారు. స్వామివారికి అలంకరణ ప్రాయంతో నాలుగురోజుల పాటు స్వామిని భజన కార్యక్రమాలు, మేళ తాళాల మధ్య బ్రహ్మోత్సవాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో నెల్లుట్ల రమాదేవి, ప్రభావతి, వైస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, అర్చకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బ్రూనో వర్ధంతి



**ప్రజాపక్షం/ మంచిర్యాల :**మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇటాలియన్ తత్వవేత్త గ్యార్డెనో బ్రూనో వర్ధంతిని సత్యాన్వేషణ దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్వి దేవి పోచన్న మాట్లాడుతూ మనువాదానికి వ్యతిరేకంగా పోడాలని ప్రజలకు పిలుపినిచ్చారు. బ్రూనో కోపర్నికస్ సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని అనంత విశ్వ సిద్ధాంతాన్ని ప్రతిపాదించడంతో క్రైస్తవ మత పెద్దలు అతనిని విభేదించారని అన్నారు. భూకేంద్ర సిద్ధాంతాన్ని తిరస్కరించినందుకు 1600 ఫిబ్రవరి 17న బ్రూనోను సజీవదహనం చేశారని, తాను నమ్మిన సత్యం అచంచలమని చివరి శ్వాస వరకు నిలబడ్డాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మ ణ్, మాడిశెట్టి సత్యనారాయణ, కీర్తి రాజు, వెన్న మొండి, పురం శెట్టి శ్రీధర్, మాడిశెట్టి సురేష్, మాడిశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## యువజన ఇన్‌చార్జిని సన్మానించిన యువజన నాయకులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జాతీయ ఇన్‌చార్జి కృష్ణ అలవేరును సోమవారం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్‌గౌడ్ రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్‌లు ఘనంగా సన్మానించారు. జాతీయ అధ్యక్షులు ఉదయ్‌భానును మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లాలోని యువకులు ఎదుర్కొంటున్న సమస్యలు రాజకీయ పరిస్థితులపై క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జక్కడి శివచరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరాల నిహార్ ఆర్మూర్ అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నా రు.

## వేల్పూర్ గ్రంథాలయంలో వైఫై సౌకర్యం




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**వివిధ పోటీ పరీక్షల ఉద్యోగాల కోసం ప్రిపేరయ్యే అభ్యర్థులకు, పాఠకులకు వేల్పూర్ గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు కల్పించామని కొత్తగా వైఫై సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చామని గ్రంథాలయ లైబ్రేరియన్ శ్వేత తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, సెక్రటరీ బుగ్గ రెడ్డిల సహకారంతో వేల్పూర్ గ్రంథాలయంలో అన్ని పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు పుస్తకాలు, మెటీరియల్, వార్తపత్రికలు అందుబాటులో ఉంచామని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.సోమవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలోని ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సామాగ్రి భద్రతపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఎన్నికల సామాగ్రిని అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుతున్న సామాగ్రి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు.కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు ఎన్నికల సామాగ్రి రిజిష్టర్లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి,రెవెన్యూ అధికారులు,సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ కౌటాల :**132 కెవి నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులలో భాగంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాలకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎడిఇ రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని యాపల్ గూడ, గురుదుపేట, కనికి, బోదంపల్లి, నాగపెల్లి, కన్నెపల్లి గ్రామాల వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## బాల్య వివాహాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:**బాల్య వివాహాలను చేయడం చట్టరిత్యా నేరమని, దీనికి గాను 2 సంవత్సరాల శిక్షతో పాటు రూ. 2 లక్షల జరిమానాను విధించడం జరుగుతుందని డిసిపిఓ బూర్ల మహేష్ అన్నారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన మైనర్ అమ్మాయికి జిల్లా కేంద్రంలోని రాజంపేటకు చెందిన అబ్బాయితో ఆదివారం వివాహం జరగాల్సి ఉండగా 1098 టోల్ ఫ్రీ నెంబర్లు అందిన సమాచారం మేరకు బాలరక్ష భవన్ సిబ్బంది వెళ్లి వాహనాన్ని అడ్డుకొన్నారు. వివాహరం జరగాల్సిన మైనర్ అమ్మాయిని ఆసిఫాబాద్ సఖీ కేంద్రానికి తరలించి ఇరువైపుల కుటుంబసభ్యులను కుల పెద్దలను పిలిపించి సోమవారం కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, బాల్య వివాహాల ద్వారా ఎదురయ్యే ఆరోగ్య, మానసిక సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ బాల ప్రవీణ్, కౌన్సిలర్ చంద్రశేఖర్, రవళి, జమున, సఖీ అడ్మిన్ మమత, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ మండలంలో సింగపూర్ గ్రామపంచాయతీ లో సోమవారం పలు పనులను తనఖీ చేసిన ఎంపీవో రత్నాకర్ రావు,ఎంపీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి, గ్రామంలో తడి చెత్త పోడి చెత్త వాడకం గురించి,పల్లె ప్రకృతి వనంలోని చెట్లను పరిశీలించి రాబోవు వేసని కాలంలో మొక్కలను సంరక్షణగా చూడాలని,అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఎలాంటి భోజనం అందిస్తున్నారో పరిశీలించారు.అంగన్వాడి టీచర్ ను గర్భిణీ స్త్రీలకు,చిన్నపిల్లలకి పోషకాహారం ఏ విధంగా అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఒలంపిక్ అధ్యక్షులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఒలంపిక్ అధ్యక్షులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రూరల్ ఎమ్మెల్యే ఏ జన్మదినం సందర్భంగా బాజిరెడ్డి స్వగృహంలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవ్‌రెడ్డి పూలగుచ్చం ఇచ్చి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాజిరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నివాసం బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సందడిగా మారింది. సంజీవరెడ్డితో పాటు బోర్గాం మాజీ సర్పంచ్ ఈగ శ్రీనివాస్‌రెడ్డి, బోర్గాం బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు నర్సారెడ్డి, బాల్‌రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాదరి సంజీవ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మైనార్టీ యువ నాయకులు సయ్యద్ నాబి పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ..

**ప్రజాపక్షం/ఖానాపూర్:**పట్టణంలో మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు.బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంఛార్జి జాన్సన్ నాయక్ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి,స్థానిక తెలంగాణ చౌక్ లో కేక్ కట్ చేసి,తదనంతరం ప్రభుత్వ హస్పిటల్ లో రోగులకు పార్టీ శ్రేణులతో కలిసి పండ్లు పంపిణీ చేశారు.జాన్సన్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ వాళ్ళనే రాష్ట్రం ఏర్పడింది అని డీల్లీ గద్దెను ఎదిరించి తెలంగాణ ఆత్మ గౌరవ పతకాన్ని ఎగురవేసి దీశాలి అని,కెసిఆర్ ఆరోగ్యంగా ఉండి మళ్లీ తెలంగాణ రాష్టానికి ముఖ్యమంత్రిగా వస్తారని అన్నారు.అలాంటి వ్యక్తి కి ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల తరుపున జన్మదిన శభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాజగంగన్న,కల్వకుంట్ల నారాయణ,గౌరీకర్ రాజు,సల్ల చంద్రవాస్,సరోజ,కొక్కుల ప్రదీప్ పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

## టోల్‌ప్లాజా వద్ద మంత్రికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్ రాజీవ్ రహదారి టోల్‌ప్లాజా వద్ద సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు పెద్దపల్లి డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గోదావరిఖని పర్యటనకు వెళ్తున్న మంత్రిని కలిసి ఉమ్మడి కన్నాల గ్రామ పంచాయతీలోని సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు సమ్మయ్య తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఉమ్మడి కన్నాల మాజీ సర్పంచి లాల్‌సింగ్ నాయక్, రాణాపూర్, బామ్లానాయక్‌తండా మాజీ ఉప సర్పంచులు బాలగొని కుమార్‌గౌడ్, బదావత్ జ్యోతి శంకర్‌నాయక్, షబ్బీర్, దాసరి సాగర్,అశోక్, బండారి రాజులు ఉన్నారు.

## కుంగ్‌ఫూ పోటీల్లో బంగారు పతకం

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కుంగ్ ఫూ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ పోటీల్లో సీనియర్స్ విభాగంలో 8వ తరగతికి చెందిన కె.సంజన బంగారు పతకం, 7వ తరగతికి చెందిన జి.నిత్య, కె.చంద్రకళలు కాంస్య పతకాలు సాధించడంతో విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీర్ల నీరజతో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయినీలు , పిఇటి ఇ. ఆంజనేయులు, మాస్టర్ సాటోజి గణేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇసుక వేలం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**ఇటీవలి నిర్మల్ గ్రామీణ మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో అక్రమంగా పట్టుబడ్డ 35 ట్రాక్టర్ల ఇసుక వేలంపాటను సోమవారం మంజులాపూర్ సమీపంలో అధికారుల సమక్షంలో నిర్వహించారు.ఈ వేలం పాటలో ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నారు.కాగా 64700 రూపాయలకు ఇసుకను వేలం పాటలో షేక్ ముబీన్ అనే వ్యక్తి దక్కించుకున్నారు.ఈ వేలంపాటలో నిర్మల్ గ్రామీణ మండలం తహసీల్దార్ సంతోష్ కుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,నిర్మల్ గ్రామీణ ఎస్సై లింబాద్రిపాల్గొన్నారు.

## మహా శివరాత్రి జాతర పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ ఆర్మూర్ :**చేపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే మహా శివరాత్రి జాతర ఉత్సవాల్లో భాగంగా ఈ సంవత్సరం కూడా గ్రామాభివృద్ధి కమిటి, సాయిబాబా ఆలయ కమిటి, శివ భక్తులు ఆధ్వర్యంలో సోమవారం 4.30 గంటలకు శ్రీ రాజరాజేశ్వర మందిరం వద్ద మహాశివరాత్రి జాతర పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు మేడిపల్లి శ్రీకాంత్, ఆర్మూర్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు జి. లింగం గౌడ్, మాజీ ఎంపిటిసి జన్నేపల్లి గంగాధర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ కటిక శ్రీనివాస్, సొసైటీ మాజీ డైరెక్టర్ సారంగి శాంతికుమార్, బద్దం రాజు, లక్కి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో గ్రామ కార్యదర్శుల పాత్ర కీలకం..

**ప్రజాపక్షం/మామడ :**ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజలకు సేవలందించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావ్ గ్రామకార్యదర్శులకు పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలల్లో ఎలాంటి సమస్యలు తేలేత్తకుండా చూసుకువాలని,సానిటషన్,తాగు నీటి,పరిశుభ్రత అభివృద్ధిలో గ్రామ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు.కానీ ప్రభుత్వం ద్వారా గ్రామాలకు ఎలాంటి నిధులు అందడం లేదు,దీని ద్వారా గ్రామాల సమస్యలు కుంటు పడుతున్నాయి.కార్యదర్శులు తమ స్వంత జీతాలను సైతం గ్రామాల కోసం ఖర్చు చేస్తున్నారు.ఏకార్యదర్శిని ప్రశ్నించిన డబ్బులు కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు వచ్చేది వేసవి కాలం నీటి ఎద్దడి ఎదుకుకోవడానికి తగిన జి.పి.నిధులను విడుదల చేయాలనీ లేకుంటే సకాలంలోనే స్థానిక ఎన్నికలు నిర్వహించలని ప్రజలు సైతం కోరుతున్నారు.మండలంలో పలు గ్రామాలలో చేతి పంపులు మరమ్మత్తులు నోచుకోలేని దుస్థితి ఏర్పడినందని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**ప్రజాపక్షం/ హాజీపూర్:**మండలంలోని కర్ణ మామిడి గ్రామంలో సోమవారం పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి 6 గురు పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. ఎస్ఐ గోపతి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం కర్ణమామిడి గ్రామంలో పేరాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు స్థావరంపై దాడి చేయగా 6 గురు పేకాట ఆడుతుండగా పట్టుబడ్డారు. వీరి వద్ద నుండి రూ. 1630 నగదు, పేక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారిపై గేమింగ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బోథ్:**తెలంగాణ రాష్ట్ర సాధకులు, బంగారు తెలంగాణ నిర్మాణ, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మ దినం సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమ వారం తన నివాసం వద్ద నిర్వహించిన రక్తదాన శిభిరానికి అభిమానులు, నాయకులు, వికలాంగులు, రైతులు భారీ ఎత్తున తరలివచ్చి రక్తదానం చేస్తూ ప్రతి ఒక్కరు కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ తాను నిర్వహించిన రక్తదాన శిభిరానికి భారీ స్పందన లభించిందని అన్నారు. నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల నుంచి 700 మంది రక్తదానం చేశారని దీనిని బట్టి తెలంగాణలో ఇంకా ప్రజలు కేసిఆర్ నే కోరుకుంటున్నారని అన్నారు.మాజీ ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



**మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం, మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ(తొలి) ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షతన కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేసీఆర్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా, మోర్తాడ్ పీఏసీఎస్ ఛైర్మన్ కల్లెడ అశోక్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గడివే నవీన్, ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ పాపాయి పవన్, బోగ ఆనంద్, జేసీ గంగారెడ్డి, కె.చిన్న రాజేశ్వర్, భూమా రెడ్డి, ఏనుగు రాజేశ్వర్, దేవదాస్, రాజు, సంజయ్, ఉదయ్, మహిళ నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



**నందిపేట్** :నందిపేట్ మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు జరుపుకున్నారు. నందికేశ్వర ఆలయంలో అర్చకులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**కాసిపేట** :తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన వేడుకలు కానిసేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్ల రమణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్‌కట్ చేసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ 2001అప్పటి సమైక్య వాదులు ఎంత బలంగా ఉన్నా భయపడ కుండా ఉద్యమాన్ని మొదలు పెట్టి, సంపన్న వర్గాలను ఏకం చేసి రెండు జాతీయ పార్టీల మెడలు వంచి రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. 10 ఏళ్లలో దేశంలో మన రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని, ప్రాంత అభివృద్ధి అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి పల్లె చంద్రయ్య, మాజీ ఎంపిటిసి కొండ బత్తుల రామచందర్, మంజులా రెడ్డి, మొటూరి వేణు, వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.



**రామకృష్ణాపూర్:**ఉద్యమ కారుడు తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖఱ్ రావు పుట్టిన రోజు వేడుకలను సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కంబగోని సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్ మాట్లాడుతూ కేసిఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని తెలంగాణ కోసం అన్ని పదవులను త్యాగం చేసిన మహానాయకుడని, తెలంగాణ వచ్చిందంటే కేసిఆర్ మొండిపట్టుదలే కారణమన్నారు. తెలంగాణ జైత్రయాత్రనో కేసిఆర్ శవయాత్రనో అని ఆమరణ నిరాహార దీక్షకు దిగారని కేసిఆర్ దీక్ష చేపట్టడంతో కేంద్రం కూడా దిగొచ్చి తెలంగాణ ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోగుల మల్లయ్య, ఓదేలు, అనిల్ రావు, మహేష్, రాజు, కుమార్, ఆసాల రాజన్న, లక్ష్మారెడ్డి, శశి, చంద్రమౌళి, రామిడి లక్ష్మి కాంత్, పిల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



**సారంగాపూర్:**సారంగాపూర్ మండలంలోని తాంద్రజి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు,యువ నాయకులు ధనంజయ్,రవి,కృష్ణ పటేల్,గంగన్న అల్లి సబ్,సాయినాథ్,బాపయ్య పటేల్ నర్సయ్య తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**లోకేశ్వరం** :లోకేశ్వరం మండలంలోని కాండ్లి,మన్మధ్ గ్రామంలోని బిఆర్ ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి,మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేసిఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ ఫోటోకు పాలాభిషేకం చేసి ఘనంగా నిర్వహించారు.పడకంటి రమాదేవి మాట్లాడతూ..తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేశారని తెలంగాణ రాష్ట్రానికి మొట్ట మొదటి సీఎంగా అభివృద్ధి కార్యక్రమాలు డబుల్ బెడ్రూంలు దళిత బంధు,రైతుబంధు 500 ఓటర్లు ఉన్న తండాలను గ్రామాలను గ్రామపంచాయతీలుగా చేయడం కళ్యాణ లక్ష్మి పథకం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంగాధర్ సందీఫ్ సోషల్ మీడియా బండి ప్రశాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**మామడ** :మండలంలోని కొరటికల్ ఆయా గ్రామలలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ పాకాల చంద్రశేఖర్ గౌడ్,ముండల బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను కెసిఆర్ ఫోటోకు పాలాభిషేకం చేసి ఘనంగా నిర్వహించి.మొక్కలు సైతం నాటారు.మండల కన్వీనర్ మాట్లాడతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేశారని తెలంగాణ రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందిన ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ధర్మపురి** : జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో సోమవారం బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ధర్మపురి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానంలో బిఆర్ఎస్ నాయకులు కేసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం దర్మపురిలోని నందీ కూడలి వద్ద కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ నేతృత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి తాజా మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, మాజీ వైస్ ఛైర్మన్ రామన్న, అశోక్ తదితరులు ఉన్నారు.

# ఉష్ణం... శీతలం పగలు భగ భగ

* రాత్రి గజగజనాలుగు రోజులుగా వాతావరణం లో మార్పులు
*శివరాత్రికి ముందే భానుడి ప్రతాపం
*వాతావరణ మార్పులతో వ్యాధులు ప్రబలే అవకాశం



**ప్రజాపక్షం /గొల్లపల్లి :** ఓవైపు పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండగా మరోవైపు రాత్రి వేళల్లో చలి గాలులు వీస్తున్నాయి .గత నాలుగు రోజులుగా వాతావరణం లో అనూహ్య అసమానతలు కనిపిస్తున్నాయి .ఈ విధంగా భిన్నమైన వాతావరణ మార్పులతో ప్రజానీకం ఇబ్బందులు పడుతోంది .ఒక్కసారిగా వాతావరణం లో మార్పులు రావడంతో వ్యాధులు సక్రమించే అవకాశాలు ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

దంచి కొడుతున్న ఎండలు : సాధారణంగా మహాశివరాత్రి దాటితేనే వేసవికాలం ప్రారంభమవుతుంది .కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా ముందే ఎండలు దంచి కొడుతున్నాయి .అదే క్రమంలో రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరుగుతోంది . ఉదయం 9 నుంచి ఎండలు దంచి కొడుతున్నాయి .ఎండలు పెరగడంతో వ్యవసాయ పనులతో పాటు ఇతర పనులకు బయటకి వెళ్లేవారు జాగ్రత్తలు వహిస్తున్నారు .పరిస్థితులు ఇప్పుడే ఈ విధంగా ఉంటే ఏప్రిల్ ,మే నెలలో ఏ విధంగా ఉంటుందోనని ఊహించుకుంటేనే భయమేస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .రాత్రి వేళల్లో చలి గాలులు వీస్తున్నాయి .దీంతో రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరుగుతోంది .భిన్న వాతావరణ పరిస్థితులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు వాతావరణం లో వచ్చిన భిన్న మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు .ఒక్కసారిగా మార్పులు రావడంతో పరిస్థితులకు ప్రతి ఒక్కరు అలవాటయ్యే వరకు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది .సాధారణంగా చలి ,వేడి తీవ్రతతో జలుబు ,తల నొప్పి ,జ్వరం అలసట తదితర వ్యాధులు వస్తుంటాయని సంబంధిత వైద్యులు చెబుతున్నారు . ఇప్పటికే భిన్న వాతావరణ పరిస్థితులతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు .ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేడి సంవత్సరం గా గత ఏడాది నమోదైందని ,ఈ ఏడాది కూడా ఉష్ణోగ్రతల్లో కొత్త రికార్డుల నమోదుకు అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు .ప్రపంచవ్యాప్తంగా వాతావరణం లో వస్తున్న మార్పులే ఇందుకు కారణమని చెబుతున్నారు . వాతావరణ మార్పులకు అనుగుణంగా వాతావరణ పరిస్థితులకు అలవాటు పడేంత వరకు ఆహారం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

## ... జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్** :రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారితో కలిసి పౌరసరఫరాల ఉప తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణి వ్యవస్థ కార్యకలాపాలను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని తెఇపారు. రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, పిడిఎస్ బియ్యం అక్రమంగా కొనడం, అమ్మడం చేసిన వారిపై పిడిఎస్ కంట్రోల్ ఆర్డర్ 2016 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యాన్ని అందిస్తుందని, రేషన్ కార్డు దారులు ఈ బియ్యాన్ని కుటుంబ అవసరాల కోసం వినియోగించాలని, విక్రయించకూడదని తెలిపారు. ఎవరైనా పిడిఎస్ బియ్యం అక్రమంగా కొనుగోలు, విక్రయించినట్లు గుర్తించినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారి రేషన్ కార్డు తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్‌ఫూ,కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కుంఫు,కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబ రిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 16వ తేదీ ఆదివారం సిరిసిల్లలో జరిగిన ఫస్ట్ రాష్ట్రస్థాయి కుంఫు, కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్,జి హర్షవర్ధన్ కట, స్పారీ విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్ప డుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్ష ణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

## ఈనెల 26న 24 గంటల గాన స్వరాభిషేకం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ లో గల జవ్వాజి పుల్లయ్య శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవా లయం (ధర్మశాల) లో ఈ నెల 26న డా.నక్క రాజు నిర్వహించనున్న 24 గంటల గాన స్వరాభిషేకం వాల్ పోస్టర్ ను ఆధ్యా త్మిక ప్రముఖులు సోమవారం ఆవిష్కరిం చారు. గత 13 వసంతాలుగా నక్క రాజు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక గాన స్వరాభిషేకం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 7వ సారి 24 గంటల నిర్విరామ గాన స్వరాభి షేకం కార్యక్రమాన్ని వాణి నగర్ జగిత్యాల లోని జవ్వాజి పుల్లయ్య శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ధర్మశాల లో నిర్వ హించే ప్రయత్నం చేయడం ఆనందంగా ఉందని ఆలయ కమిటీ పర్యవేక్షకులు జవ్వాజి సందీప్ అన్నారు. భగవత్ బంధు వులు అందరూ హాజరై ఈ 24 గంటల కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆధ్యా త్మిక ప్రముఖులు మాట్లాడుతూ నక్క రాజు చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను, ఆయన పొందిన అవార్డులు, డాక్టరేట్ పట్టా లను అభివర్ణిస్తూ అభినందించారు. ఈ నెల 26 బుధవారం ఉదయం 800 గంటల నుండి 27 గురువార్గం ఉదయం 800 గంటల వరకు ఈ మహా సంకల్ప దృఢ" నిశ్చల శివ నామ గాన స్వరాభిషేకం జరుగు తుందని నక్క రాజు తెలియ జేశారు. భగవత్ బంధువులు, ఆధ్యాత్మిక ప్రము ఖులు, కళాకారులు, గాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి సహక రిస్తూ విజయ వంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పర్యవేక్షకులు జవ్వాజి సందీప్ కుమార్, విశ్వ హిందూ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్య క్షులు బోయిని పద్మాకర్, అయ్యప్ప స్వామి భజన మండలి సేవా ట్రస్ట్ అధ్యక్షులు నీలం దశరథ రెడ్డి, ఉపాధ్యక్షులు మార కైలాసం, జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం, సీనియర్ పాత్రి కేయులు, ఐజెయు జాతీయ ప్రెస్ కౌన్సిల్ మాజీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, త్రిశూల్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు నందయ్య, డాక్టర్ మారంపల్లి ఆనంద్, బానుక మహేష్, మానవ హక్కుల సంఘం సభ్యులు రాథోడ్, ప్రభాకర్, భరత్, కళాకారులు గడ్డం రమేష్, కాసర్ల భీమన్న, కోయల్ కార్ శరత్, నక్క సునీల్, సాయి, మహిళా ఆధ్యా త్మిక ప్రముఖులు లక్క రాజు శ్రీలక్ష్మి రామా రావు, అంగరి తార కిరణ్, పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఫిబ్రవరి 18 నుంచి 22 వరకు జూనియర్ కళాశాల యందు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు.పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 17 వరకు జరుగుతున్నాయని తెలి పారు. ఒకటి, రెండు, మూడో విడతల ప్రాక్టికల్ పరీక్షలలో గైరా హాజరైన విద్యార్థిని విద్యార్థులకు ఫిబ్రవరి 18 నుంచి ఫిబ్రవరి 22 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు పెద్దపల్లి యందు తిరిగి నిర్వహించడం జరుగుతుందని, దీనికి సంబంధించిన టైం ్ధం వివరాలు సంబంధిత కళా శాల ప్రిన్సిపాల్ లను సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని గైర్హాజరైన విద్యార్థిని విద్యార్థులందరూ చదివియోగం చేసుకోవాలని ఇంటర్మీడి యట్ జిల్లా నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలి పారు.

## మళ్లీ సారే కావాలనుకుంటున్న తెలంగాణ ప్రజానీకం



**ప్రజాపక్షం/గంగాధర:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టిన రోజు సంధర్బంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా గంగాధర చౌరస్తా మధురా నగర్‌లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశం కర్ మొక్కలు నాటారు. కేక్ కట్ చేసి కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. గడిచిన యేడాది కాలంలో తెలంగాణ తీవ్ర నష్టానికి గురవుతోందని విమ ర్శించారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆశా భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, ఆకుల మధు సూధన్, జోగు సాగర్, రామిడి సురేందర్, వడ్లూరి ఆది మల్లు, ఆకుల శంకర్, బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సామంత్రుల శ్రీనివాస్, మామిడి అఖిల్, సము ద్రాల అజయ్, ఎండి అజ్జు, లింగాల లింగయ్య, రమేష్, అబ్బాస్, కొముురయ్య తదితరులున్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/తిమ్మాపూర్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్‌లో బిఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ఆద్వర్యంలో 71వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంజ నేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లను ప్రజ లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, నాయిని వెంకట్ రెడ్డి, పొన్నాల సంపత్, ఎలుక ఆంజనేయులు, ఎడ్ల అంజి రెడ్డి, శివ, కొంద్ర రాజు, సాగర్, అక్బర్, నేదునూరి గంగ రాజం, జక్కని రవి, అడిచర్ల సత్యనారాయణ, ల్యాగల వీరా రెడ్డి, బేతి శ్రీనివాస్, అశోక్, సాయి అజయ్, గూడ కృష్ణ, రమేష్, ముప్పిడి సంపత్ రెడ్డి, వంతడ్పుల సంపత్, కొము రయ్య, వంగాల శ్రీనివాస్ రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, నార్ల అశోక్, గాండ్ల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, రాజేందర్, ల్యాగల బాపురెడ్డి, సది గౌడ్,అంజి తదితరులున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/గంగాధర:** పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. గంగాధర మండ లంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో నరేందర్‌రెడ్డికి మద్ద తుగా సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో పట్టభద్రులను కలిసి నరేందర్‌రెడ్డికి ఓటు వేయాలని వారు కోరారు. నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్, కురి క్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, రాజగో పాల్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సత్తు కనుకయ్య, బూరుగు గంగన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, అట్ల శేఖర్ రెడ్డి, కరుణాకర్, సతీష్, మధు, పడితపల్లి కిషన్, భాస్కర్, వేముల అంజి, ఆనంద్, కిరణ్, నాగేందర్ తదిత రులున్నారు.

## పుట్నూర్‌లో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని పుట్నూర్, కుక్కలగూడూర్‌ల్లో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 25 కెవీఏ డీటీఆర్ రెండు ట్రాన్స్‌ఫార్మర్లను దొంగతనం చేశారు. ఒకొ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న 10 కిలోల కాపర్ తీగెను ఎత్తు కెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ బాక్స్ పగులగొట్టి ఆయిల్ కింద పడేసి తీగె ఎత్తుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు కలిపి సుమారు రూ.50 వేల నష్టం వాటిలినట్లు తెలిపారు. బసంత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కాగా, ఇటీవల అంతర్గాం మండలంలో కూడ కొందరు వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి చోరీ చేసేందుకు ప్రయత్నించారు. అందులో ఉన్నది అల్యూమినీయం తీగె కావడంతో వదిలేశారు. ఏడాది క్రితం ఒక పుట్నూర్ సబ్ స్టేషన్ పరిధిలోనే 12 ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ చోరీ జరిగినపుడల్లా నాలుగైదు రోజుల పాటు వ్యవసాయ సాగు భూములకు విద్యుత్తు సరఫరా నిలిచి నీరు అందదు. ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ ముఠా కారణంగా ఇటూ అధి కారులకు, అటూ రైతులకు ఇబ్బంది ఎదురౌతున్నది.

## నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

**ప్రజాపక్షం/రామడుగు:** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మద్దతుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఆద్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్బంగా నరేందర్‌రె డ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, కరీంనగర్ జిల్లా సెక్రటరీ కవిత, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, తిరుపతి హనుమంతు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు స్వామి, ఎల్లన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుపురం పర్శరాం గౌడ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజి అజయ్, మాణిక్యం, రాంరెడ్డి, పవన్, మారుతి, తిరుపతి తదితరులున్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/రామడుగు:** మండలంలోని కొక్కెరకుంట గ్రామంలో చాలా రోజుల నుంచి అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడు తున్న అనమల్ల రవి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు జవ్వాజి హరీష్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి ఆధ్వర్యంలో టిబి వ్యాధిపై అవగాహన



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తుల సీదాస్ ఆద్వర్యంలో సోమ వారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఆరు సంవ త్సరాల పైబడి పొగ తాగుతూ మద్యం తాగే వారికి స్క్రీనింగ్ చేసి తెమడ పరీక్షల నమూనా తీసుకున్నారు. వైద్యం సమయంలో పోష కాహారం కోసం ప్రతి నెల రూ.వెయ్యి బ్యాంకులో జమ అవుతా యని డాక్టర్ తులసీదాస్ తెలిపారు.

## సోమేశ్వర ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ప్రసిద్ధిగాంచిన శ్రీకనక సోమేశ్వర ఆల యంలో మహాశివరాత్రి పురస్కరించుకుని ఈ నెల 26వ తారీఖున జరిగే ఉత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్న యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సోమేశ్వర కొండ కింద ఉత్సవాల కోసం రుపొందించిన గోడ పత్రికను ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి సంది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నల్ల రాజారెడ్డి, నాయ కులు శరత్ మల్లయ్య, భిక్షపతి, ఆనంద్, ఆలయ కమిటీ ఉపాధ్యా క్షుడు ఇల్లెందుల తుక్కారాం, సభ్యులు ఉన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఉద్యమ నేత తెలంగాణ ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని శ్రీ శ్రీ శ్రీ జయదుర్గ అమ్మవారి ఆలయంలో రామానంద భారతి మహా స్వామి, శ్రీరాంభట్ల శివ శర్మ సమక్షంలో 25 మంది ఋత్వికులతో ఆయుష్య హోమాన్ని నిర్వహించినట్లు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నేత తెలంగాణ ప్రదాత గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిండు నూరేళ్ళు జీవించాలని, తిరిగి మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని కాంక్షిస్తూ 25 మంది ఋత్వికులతో ఆయుష్య హోమాన్ని నిర్వహించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్ర రాక పూర్వం ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం, నీళ్ళు, నిధులు, కావలసిన వనరులు ఉండి నిర్లక్ష్యానికి గురైన ప్రాంతమని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ కు అన్యాయం జరిగిందని, కెసిఆర్ మా తెలంగాణ ప్రాంత మాకే కావలే అని తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ ను సహకారం అందించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని,సాధించిన రాష్ట్రంలో ప్రజలు ఎలాంటి అవసరాలు ఉన్నాయి, ఉమ్మడి రాష్ట్రంలో 60 సంవత్సరాలు ఎలాంటి అభివృద్ధి లేకుండా నిర్లక్ష్యానికి గురైందో వాటిని తెలుసుకుని, నాడు నీళ్ళు ఉండి నీళ్ళు లేని పరిస్థితి, రైతులు ఆకలి చావులు ఆత్మహత్యలతో తల్లడిల్లిన ప్రాంతాన్ని , కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సస్యశ్యామలం చేసి, 24 గంటల కరెంటు, వైద్యం, విద్య, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చేసి చూపించిందిన గొప్ప నాయకుడని,అలాంటి నాయకులు నిండు నూరేళ్ళు జీవించాలని, తిరిగి మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రి గా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని కాంక్షిస్తూ, దేవదేవి దుర్గా మాత సన్నిధిలో ఆయుష్య హోమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం కెసిఆర్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెంట రాజేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## కెసిఆర్ అంటేనే తెలంగాణ ప్రజల గుండెచప్పుడు



**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** ఉద్యమనేత తెలంగాణ ణ ప్రదాత ,తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ మాట్లాడుతూ కెసిఆర్ ఇది కేవలం పేరు మాత్రమే కాదని ,తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అని నిరూపించిన బలమైన ఉద్యమ నేత అని అన్నారు. రాదనుకున్న తెలంగాణను సాధించిన ఘనుడిగా ఆయన పేరును చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా లిఖించు కున్నారన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను 62 ఏళ్ల కలను సహకారం చేయడమే కాకుండా తన ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు .తెలంగాణను అభివృద్ధిలో మౌలిక సదుపాయాల కల్పన ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాల రూపకల్పనతో తనదైన ముద్ర వేసుకున్నారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ ,బొల్లం రమేష్ ,అశోక్ రావు ,బలభక్తుల కిషన్ ,నల్ల శ్యామ్ ,కచ్చు కొమురయ్య ,చెవుల రవీందర్ ,మహిళా అధ్యక్షురాలు అనిత ,నవ్వ తిరుపతి ,గోవిందుల జలపతి ,కలకోట సత్యం ,లింగారెడ్డి ,గంగారెడ్డి ,మారం రాజశేఖర్ పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సారంగపూర్‌లో



**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలోని శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలి , మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయ ఆవరణలో నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి పండ్లు , ఫలాలు పంపిణీ చేసి క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు తేలు రాజు, మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సాగి సత్యంరావు, మాజీ సర్పంచ్‌లు నారాయణరావు, తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో రెన్యూవల్ కన్సల్టెంట్ పే చేయాలని ఎంఎల్‌సికి వినతి



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు ఆటో రెన్యువల్, కన్సల్టెంట్ పే వెంటనే అమలు చేయాలని ఎంఎల్‌సి తాటిపర్తి జీవన్‌రెడ్డికి లెక్చరర్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలుక సుప్రియ, గెస్ట్ మహిళ లెక్చరర్ల అధ్యక్షురాలు నీరటి దివ్యరాణి, కవిత, స్వప్న, రజిత, ప్రతిభ, స్వరూప, ప్రమోద్, వేణు, సత్తయ్య, శ్రీనివాస్, రాహుల్ గణపతి తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**ప్రజాపక్షం/ రామగిరి :** పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండల కేంద్రంలో గల కేశవ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు ఫిబ్రవరి 17 ను పురష్కరించుకుని సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనాల వెంకట స్వామి పటేల్ ఆధ్వర్యంలో మండలంలోని 9 గ్రామ పంచాయతీల పరిధిలోని 17 మంది నిరుపేద మహిళలకు 25 కేజీ ల బియ్యం బస్తాతో పాటు 17 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబాలకు 48,450 ల విలువ గల సరుకులు పంపిణి చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బోనాల వెంకట స్వామి పటేల్ మాట్లాడాతు మహనీయులైన మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల పుట్టినరోజులు ఎలా గుర్తు పెట్టుకుంటామో.. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మహనీయుడైన కేసీఆర్ పుట్టినరోజును కూడ మనం గుండెల్లో గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక పై కూడ ప్రతి సంవత్సరం కేసీఆర్ పుట్టినరోజున ఒక కొత్త కార్యక్రమంతో సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉపయోగ పడే విధంగా కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు. అంతకు ముందు నిరుపేద మహిళలు, సుందరం ఫౌండేషన్ సభ్యుల సమక్షంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వర ప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్, దేవునూరి చంద్రమౌళి, కామ సంతోష్, కురుమిళ్ల ప్రశాంత్, జంగపల్లి లక్ష్మ ణ్ లతో పాటు నిరుపేద మహిళలు పాల్గొన్నారు.

## చింతచెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి



ప్రజాపక్షం/వెల్గటూర్: జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని శానబండ గ్రామానికి చెందిన రైతు కూలి కడారి లచ్చయ్య ఆదివారం సాయంత్రం చింతకాయలు దూలపడానికి వెళ్లి చింతచెట్టు ఎక్కి పడడంతో, దీంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా సోమవారం చికిత్స పొందుతూ మరణించినట్లు స్థానికులు తెలిపారు. ఇంకా వివరాలు తెలియాల్సిఉంది.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ముత్తారం :** భారాస అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సూదాటి రవీందర్ రావు తో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి, జాతిపిత కేసీఆర్ అని ఆయన అభివర్ణించారు. తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాలు కేసిఆర్ ప్రభుత్వం హయాంలోనే లబ్ధి పొందాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సూదాటి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, నరెడ్ల రమేష్, బొమ్మిడి మల్లేష్, డాక్టర్ షేర్ స్వామి, డాక్టర్ నరెడ్ల రాములు, సదానందం, ఎండి రహీముద్దీన్,కట్ల వీర చారి, గాండ్ల మధుకర్,నరెడ్ల శ్రీనివాస్, బోయిని సుధాకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడలో

**ప్రజాపక్షం/వేములవాడ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను వేములవాడ అర్బన్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రహారంలోని జోడాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. 10 సంవత్సరాలు తెలంగాణను పాలించి దేశం మొత్తం తెలంగాణ వైపే చూసే విధంగా చేసిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూర బాబు, సత్తయ్య గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### రామగుండంలో

**ప్రజాపక్షం/రామగుండం :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం రామగుండం పట్టణంలోని తబితాఆశ్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృక్షార్చనం, అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. ఆశ్రమంలో పండ్ల మొక్కలు నాటి కెసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్, నాయకులు ఉప్పరి లక్ష్మ ణ్, శివరాత్రి గంగాధర్, మాడిశెట్టి రవి, ఎండి.అతరోద్దీన్, బదావత్ సారయ్యనాయక్, ఆసాది వేణుగోపాల్ పాల్గొన్నారు. అదేవిధంగా అంతర్గాం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు గాలెంకి ప్రసాద్ ఆధ్వర్యంలో కెసీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒల్లెపు మల్లేష్, దేవి శంకర్, ప్రశాంత్‌గౌడ్, అరవింద్, ముదంగుల సమ్మయ్య, నరేష్, రాజు, సమ్మయ్యలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ సంయుక్త నవ్య లింగమూర్తి గౌడ్ ల వివాహం సోమవారం రామగిరి మండలం పన్నూరులోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహానికి ముఖ్య అతిథి లుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి సదానందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలువేరు లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలో తెలంగాణ తాజ మాజీ ముఖ్యమంత్రి బీఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల అధ్య క్షులు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గడిచిన పదేళ్ల పాలనలో కేసీఆర్ ఆలోచనలకు అను గుణంగా కేటీఆర్ అనుసరిస్తూ చేసిన అభి వృద్ధి పనులను గుర్తుచేసుకుంటూ, ప్రస్తుతం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పెండింగ్‌లో వున్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికార పార్టీకి సూచించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, మాజీ జెడ్పీ టీసీ గుగులోత్ కళావతి సురేష్‌నాయక్, మాజీ ఎంపీపీ మాలోత్ భూల సంతోష్‌నా యక్, మాజీ జెడ్పీ కోఆప్షన్ యం డీ చాంద్ పాషా, యుత్ అధ్యక్షులు సామల్ల దేవరాజ్ తో పాటు పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయ కులు పాల్గోన్నారు.

## ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ మార్చితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ద్విచక్రవాహ నాల సైలెన్సర్ మార్చి అధిక శబ్దంతో కాలు ష్యానికి కారణం అవుతున్న ద్విచక్ర వాహనా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అనిల్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదే శాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఎస్ఐ అనిల్ కుమార్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాలు తని ఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన ముక్కెర శ్రీకాంత్ తన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచ క్రవాహనానికి కంపేనితో వచ్చే సైలెన్సర్‌ను కాకుండా అధిక శబ్దం చేసే సైలెన్సర్‌ను బిగిం చిన అదనపు సైలెన్సర్‌ను తీయించి, అతనికి కౌన్సిలింగ్ చేసినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించి, సీట్ బెల్ట్ పెట్టుకుని ట్రాఫిక్ రూల్స్ పాటించా లని ఎస్ఐ వాహనదారులకు సూచించారు. ఎస్సై వెంట ఏఎస్ఐ, కానిస్టేబుల్స్ ఉన్నారు.

## పాల డైరీ ఆధ్వర్యంలో పరీక్షకిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/వెల్గటూర్:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన రోహిణి పాల డైరీ యజమాని గొల్ల రాజు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామచంద్రం మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు రావడానికి కష్టపడాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో పాతగూడుర్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కొప్పుల వెంకటేష్, ఎండీ హఫీజ్, దాసరి రాజేష్‌త, గుండ తిరుపతి, ఎండీ రఫిక్, గొల్ల రాజు, గొల్లపెల్లి నరేష్ ఉపా ధ్యాయ బృందం పాల్గొన్నారు.

# డ్రోన్‌తో వెదజల్లిన కుంభమేళా పవిత్రజలం..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండ లంలో గొల్లపల్లి గ్రామంలో డ్రోన్‌స హాయంతో మహాకుంభమేళా పవిత్ర జలాలను మండల బీజేపి మండల ఉపాధ్యక్షులు దాసరిగణేష్‌పూర్ణిమ ఇళ్లపై వెదజల్లారు.ప్రయాగరాజ్‌కు కుంభమేళ త్రివేణి సంగమం గంగ,యమునా,సరస్వతి,సరియూ నది మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ నర్మాదానది ధర్మపురి గోదావరి నది ముప్పైలీటర్ల పవిత్ర జలాలు తీసుకొచ్చి డ్రోన్ సహాయంతో గొల్లపల్లి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని ఇండ్లపై స్ప్రే చేశారు.గొల్లపల్లి మాజి వార్డు సభ్యులు దాసరి గణేష్ పూర్ణిమలు పవిత్ర జలాలు ఇళ్ళపై వెదజల్లడంతో గ్రామస్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల్లో ఆనందం



**ప్రజాపక్షం/రామగిరి :** తెలంగాణ రాష్ట్ర ప్రధాన మాజీ సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలప్రజలు ఆనందంగా ఉన్నారని బీఆర్ఎస పార్టీ సెంటనరీకాలనీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బాగంగా రామగిరి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ టీబీజీకేఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధిం చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు కంటనీరే మిగిల్చిందన్నారు. పదేండ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుబి క్షంగా ఉన్నారని, ఈనాడు మళ్లీ కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల కష్టాలు, బాధలు తెలి సిన నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని, ఆయన తెలం గాణ ప్రజల గుండెల్లో నిలిచారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగేలి సాంబయ్య,మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు ఆశా కుమారి, మాజీ వైస్ ఎంపీపీ కాపురాబోయిన శ్రీదేవి,మాజీ ఎంపీటీసీ దర్ముల రాజా సంపత్,గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం, బత్తిని ప్రశాంత్, నాయకులు. గౌతమ్ శంక రయ్య,అసం తిరుపతి, దేవా శ్రీనివాస్, గాజుల ప్రసాద్, రొద్ద శ్రీను, యాకుబ్, కాటా అనిల్, కుమార్ యాదవ్,ఉదయ్,మైదం సతీష్, గుండం రవి, మహిళలు మైదం స్వప్న, అశ్విని, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదినం... పాలకుర్తిలో జనసందోహం..



**ప్రజాపక్షం/పాలకుర్తి :** తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టి నరోజు వేడుకలను ఆ పార్టీ రాష్ట్ర నాయ కుడు కౌశికహరి, ఆయన సతిమణీ మాజీ కార్పొరేటర్ కౌశిక లత ఆధ్వర్యంలో పెద్ద పల్లి జిల్లా పాలకుర్తి మండలంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈసాలత కృళ్లపల్లి గ్రామ శివారులో జరిగిన ఈ వేడు కల్లో మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కెసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కోసి మిఠాయిలు పంచారు. అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తా వద్ద, కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో జాగృతి విద్యార్థి విభాగం నాయ కుడు తోట హరీష్ ఆధ్వర్యంలో, అమ్మ పరివార్ ఆశ్ర మంలో, బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారం ఎదుట కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీని వాస్ ఆధ్వర్యంలో జరిగిన కెసిఆర్ పుట్టినరోజు వేడుకల్లో కౌశిక హరి, లతలు పాల్గొని అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాకం లత దామోదర్, బక్కి రాజకుమారి కిషన్, టీబీజీకెఎస్ నాయకులు జోసఫ్, పున్నం శశికుమార్, దారంగుల కుమార్, కౌశిక భరత్, రాంబాబు, రాజు, నిమ్మరాజుల రవి, తోట హరీష్‌గౌడ్, కల్వల సాగర్, ప్రశాంత్, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరు పుకున్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని రైతులు పనిచేస్తున్న పంట పొలాల్లోకి వెళ్లి రైతులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రైతుల పక్షపాతిగా కేసిఆర్ రైతుల మదిలో చిరస్థాయిలో నిలిచిపోయారని అయినా మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకుని ఆయు రారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగస్వామి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ శరత్, మాజీ డైరెక్టర్ లక్ష్మ ణ్, నాయకులు కొడూరి భిక్షపతి, నాగరాజు, జీవన్ రెడ్డి, కొంపల్లి రాజు, రాజశే ఖర్, రాజేశ్వర్, నవీన్, లింగదాస్, రైతులుపాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తుల అరెస్ట్...

**ప్రజాపక్షం/ వీర్నపల్లి:**మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలో నిషేధిత గంజాయితో పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ ఎల్లయ్య గౌడ్ తెలి పారు. నిందుతుల దగ్గర 110 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామని, గంజాయి అమ్మిన వ్యక్తిని త్వరలో పట్టుకుంటామని వెల్లడించారు. గంజాయి నిందుతులను చాక చక్యంగా పట్టుకున్న ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, కార్తీ క్‌లను ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇంచార్జ్ కె మొగిలి అభినందించారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, ఎవరైనా పట్టుబ డితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ప్రెస్‌క్లబ్ సభ్యులకు సన్మానం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** నూతనంగా ఎన్నికైన ఎల్లారెడ్డిపేట ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఏజీపి పసులకృష్ణ అద్వర్యంలో మండల కేంద్రంలో సన్మానం చేశారు.నూతన ప్రెస్‌క్లబ్ కార్యవర్గానికి సోమ వారం శాలువాలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు.సమాజానికి ఫోర్త్ పిల్లర్‌గా పనిచేస్తున్న రిపోర్టర్లకు ఆయన పెన్నులను అందించి అభినందించారు.గౌరవద్యక్షులు ముత్తయ్యగౌడ్,అద్యక్షులు గౌరి శంకర్,కార్యవర్గ సభ్యులు ఉండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్,సద్దిలక్ష్మారెడ్డి,గుండాడి రామిరెడ్డి,గంటకార్తిక్‌గౌడ్,మర్రి శ్రీని వాస్‌రెడ్డి,ఎడ్లరాజ్‌కుమార్,బండలింగంపల్లి దేవయ్య,గంట బుచ్చ గౌడ్,సుడిద రాజెందర్ పాల్గొని ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభా కాంక్షలు తెలిపారు.

## సోమేశ్వర ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రసిద్దిగాంచిన శ్రీకనక సోమేశ్వర ఆల యంలో మహాశివరాత్రి పురస్కరించుకుని ఈ నెల 26వ తారీఖున జరిగే ఉత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్న యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సోమేశ్వర కొండ కింద ఉత్సవాల కోసం రుపొందించిన గోడ పత్రికను ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి సంది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నల్ల రాజారెడ్డి, నాయ కులు శరత్ మల్లయ్య, భిక్షపతి, ఆనంద్, ఆలయ కమిటీ ఉపాధ్యా క్షుడు ఇల్లెందుల తుక్కారాం, సభ్యులు ఉన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్



**ప్రజాపక్షం / ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్క లపేట లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ హాజరై సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన నేతలు సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరగా దేవాలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. సేవాలాల్ కరుణాకటక్షాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలని అడ్లూరి కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గిరిజన తండాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, సంగ నర్సింహులు, విజయ్, రవి పాల్గొన్నారు.

# బిసిలను గెలిపించి బడుగుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** తెలంగాణలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలే రేపటి భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను శాసించనున్నాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బిసి అభ్యర్థులను సంఘటితమై గెలిపిస్తే రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బిసి సీఎం కావడం ఖాయమన్నారు. బిసిల ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో చేపట్టిన బిసిల ప్రచార యాత్రలో భాగంగా సోమవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో వివిధ బిసి సంఘాల నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల నెపంతో టికెట్లు ఇవ్వడానికి పోటీ పడ్డాయని, బిసిలకు మాత్రం టికెట్లు ఇవ్వడానికి నిరాకరించారన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిల ఓటు బిసిలకే వేసి రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని విద్యార్థి, ఉద్యోగ, నిరుద్యోగ, ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ చట్టసభలలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన ఎమ్మెల్యేలు ఇప్పటికే 43 మంది ఎంపిలు ఉన్నారని, మళ్లీ తెలంగాణ రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బిసిలు తమకు తామే రాజకీయ సమాధి అవుతామనే వాస్తవాన్ని బిసిలు గ్రహించాలని కోరారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ అధ్యక్షతన



జరిగిన ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్లచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాంకుర్మా, ఉమ్మడి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరశురామ్ గౌడ్, సంజీవ్, నవీన్ గౌడ్, ఇంద్రమ్ రజక తదితరులున్నారు.

## పాఠశాలలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎంపిటిసి సభ్యురాలు బండారి శ్రీవాణి కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను సోమవారం నిర్వహించారు. కేక్ కోసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం నంబయ్య, ముత్యాల కనకయ్య, చందుపట్ల మధుకుమార్, మామిడాల లక్ష్మణ్, అబ్దుల్ అజీజ్, పొనగంటి శివ, దొంతుల నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదినం.. కార్యకర్తల రక్తదానం..!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ 71వ పుట్టినరోజు వేడుకలను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రాంతంలో ఘనంగా జరిగాయి. కెసిఆర్ 71వ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ ఆస్పత్రిలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు 71 మంది రక్తదానం చేశారు. ఆస్పత్రిలో గర్భిణులకు పండ్లు పంచారు. 71 మంది సింగరేణి విశ్రాంత కార్మికులను ఘనంగా సత్కరించారు. 71 మొక్కలు పంపిణీ చేశారు. వినూత్నంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం పట్ల కోరుకంటి చందర్‌కు వండర్ బుక్ ఆఫ్ రికార్డు పురస్కారాన్ని నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నడిపల్లి మురళీధర్‌రావు, గోప్ప ఐలయ్యయాదవ్, పెంట రాజేష్, మూల విజయారెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జిమ్మిబాబులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో రాష్ట్రస్థాయిలో మొదటిస్థానంలో నిలుపుదాం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** మున్సిపాలిటీ ఆస్తి పన్నులలో రాష్ట్రస్థాయిలో మొదటి వరుస సాధించి, నిలకడగా మొదటిస్థానాన్ని ఉంచేందుకు సహకరిస్తున్నందుకు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఆస్తి పన్ను వసూళ్లలో స్వయంగా మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024 25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నామని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ ఇంకా పన్నులు చెల్లించే వారు ఉన్నారని, ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని అన్నారు. ఇప్పటి వరకు 82 శాతం పన్నులు వసూళ్లు జరిగాయని, మార్చి నెలాఖరివరకు వంద శాతం పన్నులు వసూలు చేయాలని తెలిపారు. సహకరిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గానికి, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, వాణి, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో మానేరు సిబిఎస్ఇ విద్యార్థులకు పతకాలు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన తొలి రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటేలో కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సిబిఎస్ఇ పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. పోటీల్లో పాఠశాల నుంచి 5 గురు విద్యార్థులు పాల్గొనగా టీం ఓవరాల్ చాంపియన్‌షిప్‌తో పాటు ఆర్.నిక్షిత్, ఎన్.ప్రకాష్, కె.వికాస్‌లు బంగారు. ఐ.రాంతేజ, టి.మహవీర్‌లు కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. మార్షల్ ఆర్ట్స్‌లో రాణించి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ఆత్మరక్షణకు, ఆత్మస్థైర్యానికి కరాటే క్రీడ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో జాతీయ పోటీల్లో బంగారు పతకాలు సాధించి తెలంగాణకు, జిల్లాకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపాల్‌లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులున్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ,పట్నం,బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం పాల్గొని స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ సంగ సభ్యులందరూ కలిసి మల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. అంగరంగ వైభవంగా మల్లన్న స్వామికి పట్నాలు వేసి ఒగ్గు కళాకారులతో ఒగ్గు కథలతో స్వామి వారిని మెప్పిస్తున్నారని పేర్కొన్నారు. కులం ఒక బలగం బలం అని నిరూపిస్తూ అందరు కలిసి ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయాన్ని నిర్మించడం గొప్ప విషయమన్నారు. సట్టి వారాలలో మల్లన్న స్వామి వారికి ఎంతో నిష్ఠతో పూజలు చేస్తారని అన్నారు. పేద ప్రజల కొంగు బంగారమైన ఆ మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఆలయానికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు తప్పకుండా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముడికె చంద్రశేఖర్, ఏనుగు మనోహర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ చెన్నమనేని స్వయంప్రభ, ముడికె తిరుపతి, ముడికె రాములు, ముడికె నరేష్, కొమరయ్య, ప్రశాంత్, పెరంగాని మల్లేశం, బూర బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్‌డే కార్యక్రమం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గ్రీవెన్స్ డే అనంతరం ఎస్పీ మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 పిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకుఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలకు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## శాశ్వత డైరెక్టర్‌గా బల్ల విశ్వేశ్వరయ్య

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ నిత్యాన్నదాన సత్ర, భవన ట్రస్ట్ శాశ్వత డైరెక్టర్ గా బల్ల విశ్వేశ్వరయ్య గౌడ్ ను నియమించినట్లు శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదానం సత్రం అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని సోమవారం సత్ర భవనంలో అందజేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ్ నిత్య అన్నదాన సత్రం, భవన ట్రస్టు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఆయన తెలిపారు. ఆయన నియామకానికి సహకరించిన శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర భవనం గౌరవ అధ్యక్షులకు తల్వార్ సుమన్ కు, సత్రం అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సత్రం అధ్యక్షులు మాట్లాడుతూ అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర భవనంలో సుమారుగా 1, 620 సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని ఆయన విన్నవించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో అన్నదాన సత్ర భవనం నెలకొల్పడం, దాతలు సహకారంతో నిత్యం అన్నదానం కార్యక్రమం, అలాగే రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల కోసం సత్రంలో వసతి గదుల సౌకర్యం కల్పిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## యాదవ సంఘం నాయకుల ఎన్నిక

**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఇస్సంపేటకు చెందిన దారవేణి సాయికుమార్ యాదవ్‌ను అఖిల భారత యాదవ మహాసభ అంతర్గాం మండల యువజన విభాగం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా అఖిల భారత యాదవ మహాసభ పాలకుర్తి మండల యువజన విభాగం అధ్యక్షుడిగా అట్ల శ్రీనివాస్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు. సోమవారం పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని యాదవ సంఘం కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్ తెలిపారు. యాదవ సంఘం బలోపేతానికి, యాదవ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## వైభవంగా శ్రీచెన్నకేశవస్వామి కల్యాణోత్సవం

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన శ్రీచెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, పాలకుర్తితోపాటు సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.